# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
VC NEWS
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ సోమవారం 29 సెప్టెంబర్ 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 58
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఇకపై పాలన ఫ్యూచర్ సిటీ నుంచే

దేశ భవిష్యత్తు అంతా ఫ్యూచర్ సిటీ చుట్టే తిరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఏ నగరానికి లేని రేడియల్ రోడ్లు, సర్వీసు రోడ్లు, మెట్రో సౌకర్యం దీనికి ఉన్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఈ సిటీ ప్రపంచానికే తలమానికం అవుతుందన్నారు. ఈ ప్రాంత వాసులకు అత్యాధునిక వైద్యశాలలు, కాలేజీలు, వర్సిటీలు, పరిశ్రమలు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. సింగరేణి గ్లోబల్ కార్పొరేషన్ ఆఫీసు నిర్మాణాన్ని ఏడాదిలోపే పూర్తి చేస్తామని వెల్లడించారు. కొత్త యుగానికి కొత్త బాటలు వేయాలనే ఆలోచనతో ప్రణాళికాబద్ధమైన ఫ్యూచర్‌సిటీకి శంకుస్థాపన చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. చండీగఢ్ కంటే పది రెట్లు భిన్నంగా ఫ్యూచర్‌సిటీ రాబోతోందని చెప్పారు. సిటీ నిర్మాణం, అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

- నెలలో 3, 4 రోజులు నేను, భట్టి ఇక్కడే ఉంటాం : సీఎం రేవంత్
- పదేళ్లు అవకాశమిస్తే ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఇక్కడికి రప్పిస్తా
- ఇక్కడి నుంచి బందరు పోర్ట్‌కు రోడ్డు, చెన్నై, బెంగళూరుకు బుల్లెట్ రైళ్లు
- మీ భూములు గుంజుకోం.. ఒప్పించి, మెప్పించే తీసుకుంటాం
- డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ భవనం ప్రారంభం



'కుతుబ్‌షాహీలు, నిజాంలు పునాదులు వేసిన హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు నేడు ఎంతో అభివృద్ధి చెందాయి. నాడు చంద్రబాబు, వైఎస్సార్ మాకెందుకు అనుకుని ఉంటే.. ఇవాళ హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదు. నాటి నాయకుల ఆలోచన వల్లే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నాం.

2లో



## ప్రపంచ రికార్డుకు 'బతుకమ్మ' సిద్ధం

ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా సోమవారం నిర్వహించనున్న కార్యక్రమానికి సరూర్‌నగర్ మున్సిపల్ స్టేడియం ముస్తాబైంది. మైదానంలో 66.5 అడుగుల ఎత్తయిన బతుకమ్మను అధికారులు ఏర్పాటు చేశారు. పర్యాటకశాఖ ఎండీ వల్లూరి క్రాంతి, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ పంకజ, ఇతర ఉన్నతాధికారులు ఆదివారం ఇండోర్ స్టేడియంలో జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ, పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటిస్తారని జీహెచ్‌ఎంసీ తెలిపింది.



2లో


## గురుకుల గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు

హరీశ్‌రావుకు వినతి పత్రమిస్తున్న గురుకులాల గుత్తేదారులు



## విజయ తిలకం!

- ఆసియా కప్ టైటిల్ నిలబెట్టుకున్న భారత్
- టీమిండియాను గెలిపించిన తిలక్ వర్మ
- ఫైనల్లో పాకిస్తాన్ చిత్తు
- 5 వికెట్లతో సూర్యకుమార్ బృందం ఘనవిజయం
- కుల్దీప్ యాదవ్‌కు 4 వికెట్లు



2లో

దాదాపు 18 ఏళ్ల క్రితం... టి20 వరల్డ్ కప్ ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి భారత్ జగజ్జేతగా నిలిచింది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత మరోసారి చిరకాల ప్రత్యర్థితో ఆఖరి సమరంలో గెలిచే అవకాశం వచ్చింది... వరల్డ్ చాంపియన్‌గా తమ స్థాయికి తగిన అంచనాలతో భారత్ మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. గత రెండు మ్యాచ్‌ల ఫలితాలు చూస్తే టీమిండియాకు విజయం అతి సులువు అనిపించింది.



## చెరువులను చెరబడితే తాట తీస్తాం

- హైడ్రాకు జైకొట్టిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- తక్కువ ధర అంటూ తటాకాల స్థలాలను కొని పేదలు మోసపోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి
- అంబర్‌పేట బతుకమ్మకుంట పునఃప్రారంభం
- 39 ఎస్టీపీల నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్ విద్యానగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చెరువులను ఎవరు చెరబట్టినా తాట తీస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే భావితరాల కోసం, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ కోసం హైడ్రాను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నానని ఆయన గుర్తు చేశారు. విమర్శలు, ఆరోపణలను ఎదుర్కొని పని చేయడం వల్లే 35 ఏళ్ల క్రితం కనుమరుగైన బతుకమ్మకుంటను మళ్లీ బతికించుకున్నామని తెలిపారు. నగరవ్యాప్తంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మొదటి దశలో చేపట్టిన ఆరు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో బతుకమ్మకుంట ప్రధానమైనది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ తటాకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పునః ప్రారంభించారు. స్థానిక నేతలతో కలిసి గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'హైడ్రా' పాటను ఆవిష్కరించి అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. అంతకుముందు స్థానిక భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతున్నానంటూ.. సీఎం చేపట్టిన కార్యక్రమాన్ని ప్రశంసించారు. హైడ్రా వల్ల హైదరాబాద్‌కు మేలు జరుగుతోందని కితాబిచ్చారు. 'నా నియోజకవర్గం పరిధిలో మూసీ నది అభివృద్ధికి సహకరిస్తా. ఇళ్లు కోల్పోయే పేదలకు స్థానిక పోలీసు భూముల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఆ భూమిలోనే నియోజకవర్గానికి అవసరమైన అన్ని కార్యాలయాలను నిర్మించండి' అని కోరగా సీఎం అందుకు సరే అన్నారు. వెంటనే సర్వే చేపట్టి.. నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆయన యంత్రాంగాన్ని ఆదేశించారు.



2లో

## నిస్వార్థ సేవ.. క్రమశిక్షణ ఆరెస్సెస్‌కు అసలైన బలం

గాంధీ జయంతి రోజు ఖాదీ ధరించాలి

'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

## మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదు..



2లో

"గందరగోళం సృష్టించేందుకే మావోయిస్టుల నుంచి ఇటీవల ఓ లేఖ బయటకు వచ్చింది. ఇప్పటివరకు జరిగింది పొరపాటు అని, కాల్పుల విరమణ

## ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?

- కృష్ణానదిపై కర్ణాటక కుట్రను నిలువరించే దమ్ముందా?
- నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి
- రాహుల్‌గాంధీ తనను ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంలో ఉన్నాడు
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం
- సీఎం సొంత గడ్డ నుంచే స్థానిక ఎన్నికల శంఖారావం



2లో

ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి కాగా, మిగిలిన 10 శాతం పనులను సీఎం రేవంత్ రెండేళ్లు గడిచినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఈ ప్రాజెక్టును ముట్టుకోవడం లేదన్నారు.

## నాలుగు వ్యవస్థలు కునారిల్లి పోతున్నాయి.



ప్రజాస్వామ్యానికి పునాదులైన వాటిని పరిరక్షణకు పోరాడాలి.

3లో

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎ ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు.

# న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా



రంగారెడ్డి జిల్లా: త్వరలో భారత్ ఫ్యూచర్ సిటీ నుంచే పరిపాలన సాగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇకపై సచివాలయంలో కాకుండా ఫ్యూచర్‌సిటీ ఆఫీ సులో కూర్చు ని పనిచేస్తానని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) భవన నిర్మాణంతోపాటు రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్డు పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'భూమి విలువ నాకు తెలుసు. వ్యవసాయంతోనే కాదు వ్యాపారంలోనూ భూమితో నాకు సంబంధం ఉంది. మీ తాతల నాటి ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుని ముందుకు వెళ్తాం. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించుకోబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే పర్యవేక్షిస్తాం. ఇకపై సచివాలయంలో కాకుండా ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చుంటా. నెలకు మూడుసార్లు ఇక్కడే ఉంటా.

ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతా. నాతోపాటు ఉపముఖ్య మంత్రి భట్టి కూడా నెలకు నాలుగుసార్లు ఇక్కడికి వస్తారు. ఆయన కూడా తన కార్యకలాపాలను ఇక్కడి నుంచే కొనసాగిస్తారు. సింగరేణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటా యించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిందిగా కోరుతున్నా. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నాం. ఈ ఫ్యూచర్‌సిటీలో ఫార్చ్యూన్ 500 జాబితాలోని కంపెనీలు ఉండాలని కోరుకుంటున్నా. ఇప్పటివరకు నగరంలో 85 వరకే ఉన్నాయి. రాబోయే పదేళ్లలో ప్రతి కంపెనీ ఇక్కడ పెట్టుబడి పెట్టే విధంగా తీర్చిదిద్దుతున్నాం'అని వివరించారు.

భావితరాల కోసమే మా తపన

భావితరాల బంగారు భవిష్యత్తు కోసమే తమ ప్రభుత్వం కష్టపడుతోందని సీఎం రేవంత్ తెలిపారు. 'ఈరోజు కూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. కానీ మంచి సంకల్పంతో చేపట్టిన నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్ సిటీకి శంకుస్థాపన కోసం వరుణుడ కూడా సహకరించాడు. రేవంత్‌రెడ్డికి భూములున్నాయని చెప్తున్నారు. ఆయన కోస మే నగరం కడుతున్నారని ఆరోపిస్తున్నారు. నాకు భూమి ఉంటే భూమి మీదే ఉంటుంది. రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదు. నేను నాగురించో.. నా సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదు. మేమంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నాం'అని సీఎం పేర్కొన్నారు. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు చెప్పుకునేలా చేస్తా

'కుతుబ్‌షాహీలు, నిజాంలు పునాదులు వేసిన హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు నేడు ఎంతో అభివృద్ధి చెందాయి. నాడు చంద్రబాబు, వైఎస్సార్ మాకెందుకు అనుకుని ఉంటే..ఇవాళ హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదు. నాటి నాయకుల ఆలోచన వల్లే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నాం. సిలికాన్ వ్యాలీలో మన పిల్లలు గొప్ప స్థానాల్లో ఉన్నారు. గతకాలపు నేతల నుంచి మంచిని నేర్చుకుని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి. భవిష్యత్తు తరాల కోసమే భారత్ ఫ్యూచర్ సిటీ. న్యూయార్క్, టోక్యో, సింగపూర్, దుబాయ్ తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతాం. నాకు పదేళ్లు అవకాశం ఇవ్వండి. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి చెప్పుకునేలా అభివృద్ధి చేస్తాం'అని సీఎం తెలిపారు.

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

చెన్నై, బెంగళూరుకు బుల్లెట్ రైళ్లు.. బందర్‌కు రోడ్డు

ఫ్యూచర్‌సిటీకి తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతర నగరాలకు రవాణా సౌకర్యం, అంతర్జాతీయ విమానాశ్ర యం వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని సీఎం తెలిపారు. 'ఫ్యూచర్ సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నాం. ఇటు ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు వరకు రోడ్డు, బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నాం. దక్షిణ భారతదేశంలో నౌకాశ్రయం లేని రాష్ట్రం తెలంగాణ మాత్ర మే. ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతించింది'అని చెప్పారు. రైతులు నాయకుల ఉచ్చులో చిక్కుకుని నష్టపోవద్దని సూచించారు. బాధిత రైతులతో మాట్లాడి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్, టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు.

## మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదు..: అమిత్ షా

దిల్లీ: ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. భద్రతాదళాలు వారిపై ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోవని హామీ ఇచ్చారు. దిల్లీలో 'నక్సల్ రహిత భారత్'పై నిర్వహించిన సెమినార్ ముగింపు సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు."గందరగోళం సృష్టించేందుకే మావోయిస్టుల నుంచి ఇటీవల ఓ లేఖ బయటకు వచ్చింది. ఇప్పటివరకు జరిగింది పొరపాటు అని, కాల్పుల విరమణ ప్రకటించాలని, తాము లొంగిపోవాలనుకుంటున్నామని అందులో పేర్కొన్నారు. ఒకవేళ మావోయిస్టులు లొంగిపోవాలనుకుంటే.. కాల్పుల విరమణ అవసరం లేదు. ఆయుధాలను వీడి ముందుకు రండి. ఒక్క బుల్లెట్ కూడా పేలదు. రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతాం. పునరావాసం కల్పిస్తాం" అని అమిత్ షా తెలిపారు. అభివృద్ధి లేకపోవడమే మావోయిస్టు హింసకు దారితీసిందనే వామపక్షాల వాదనలను తోసిపుచ్చారు. ఈ హింస కారణంగానే దేశంలోని అనేక ప్రాంతాలు దశాబ్దాల తరబడి అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయన్నారు.

## నిస్వార్థ సేవ.. క్రమశిక్షణ ఆరెస్సెస్‌కు అసలైన బలం

దిల్లీ: నిస్వార్థ సేవ, క్రమశిక్షణ అనేవి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు అసలైన బలమని, దేశమే ముందు అనేదే సంఘ్ వాలంటీర్ల ప్రతీ చర్యకు పరమావధి అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 1925 విజయదశమినాడు ఆవిర్భవించిన ఆరెస్సెస్.. శతవార్షికోత్సవానికి సన్నద్ధమవుతున్న వేళ ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన దీనిపై మాట్లాడారు. సంఘ్ ప్రస్థానం ఎంతో ఉత్తేజభరితం, చిరస్మరణీయం, అనూహ్యమైనదని చెప్పారు. "మరికొద్ది రోజుల్లో జరగబోయే విజయదశమి చాలా ప్రత్యేకంగా నిలవనుంది. ఆరోజే ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవం. ఆరెస్సెస్ ఏర్పాటైన సమయానికి మన దేశం బానిస సంకెళ్లలో ఉంది. దేశానికి స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో, సైద్ధాంతిక బానిసత్వం నుంచి స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని ఆరెస్సెస్ చెప్పింది. ఏ విపత్తు తలెత్తినా ముందుగా సేవకు వెళ్లేది సంఘ్ కార్యకర్తలే" అని చెప్పారు.

స్వయం సమృద్ధి తప్పనిసరి

"వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ప్రజలు స్వయంసమృద్ధి బాటలో నడవడం తప్పనిసరి. దీనికోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి. అక్టోబరు 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొని ధరించాలి. చేనేత, హస్తకళాకారులు రూపొందించిన ఉత్పత్తులనే ఇంటికి తీసుకెళ్లండి" అని మోదీ పిలుపునిచ్చారు. భారత నావికాదళానికి చెందిన లెఫ్టినెంట్ కమాండర్లు- దిల్నా, రూపల ధైర్య సాహసాలను మోదీ ప్రశంసించారు. మహాసాగరాల్లో ప్రపంచయాత్ర చేస్తూ వారు చూపుతున్న తెగువను కొనియాడారు. వారితో ఫోన్‌లో సంభాషించారు.

## గురుకుల గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు



హైదరాబాద్: గురుకులాలకు నిత్యావసర వస్తువులు సరఫరా చేసే గుత్తేదారులకు 6 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో పెడితే ఆహార పదార్థాలను ఎలా సరఫరా చేస్తారు? విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా అందిస్తారు? అని ఆయన ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లో గురుకుల గుత్తేదారులు హరీశ్‌రావును కలిసి బిల్లులు విడుదలయ్యేలా చూడాలని వినతిపత్రం ఇచ్చారు. "కల్తీ ఆహారంతో గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలై ప్రాణాలు వదులుతుంటే ప్రభుత్వానికి పట్టింపు లేదు. విద్యార్థులు పస్తులు ఉండకూడదన్న బాధ్యతతో గుత్తేదారులు అప్పులు తీసుకొచ్చి భోజనాలు పెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?



నాగర్‌కర్నూల్: కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం కుట్ర చేస్తోందని, నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఆల్మట్టి పనులు ఆపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్ఎస్ రోడ్‌షో నిర్వహించిన అనంతరం జరిగిన జనగర్జన బహిరంగసభలో మాట్లాడారు. ఆల్మట్టి నిర్మాణంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి నుంచే పోరాటం సాగిందన్నారు. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం రూ.70వేల కోట్లతో ఆల్మట్టి ఎత్తును 5 మీటర్లు పెంచేందుకు నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఇదే జరిగితే కృష్ణానది నుంచి పాలమూరుకు ఒక్క చుక్కనీరు కూడా రాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి పనులు ఆపాలని కోరారు. నల్లమల పులిగా గర్జిస్తారా? లేక పిల్లిలా ఇంట్లో కూర్చుంటారా? సీఎం రేవంత్ తేల్చుకోవాలన్నారు. అప్పుడే ఆయన నల్లమల పులో లేక నక్కో తెలుతుందని చెప్పారు. రాహుల్‌గాంధీ తనను సీఎం పదవి నుంచి ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంతో రేవంత్ గడుపుతున్నారన్నారు. కేసీఆర్‌కు పేరొస్తదనే పాలమూరు ముట్టుకోవడం లేదు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు కింద చేపట్టిన నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయని కేటీఆర్ చెప్పారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి కాగా, మిగిలిన 10 శాతం పనులను సీఎం రేవంత్ రెండేళ్లు గడిచినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఈ ప్రాజెక్టును ముట్టుకోవడం లేదన్నారు.

**చరిత్రలో ఏ సీఎం ఇంత హీనంగా మాట్లాడలేదు**

గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కేసీఆర్ వంటి నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఏనాడూ సీఎం రేవంత్ తరహాలో హీనంగా మాట్లాడలేదని కేటీఆర్ చెప్పారు. గుడ్లతో గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటూ గలీజు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రం దివాలా తీసిందని, కేన్సర్ పేషెంట్‌లా ఉందంటూ, తనను కోసినా రూపాయి రాదంటూ మాట్లాడటం ఆయన చిల్లర బుద్ధికి నిదర్శనమన్నారు.స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అచ్చంపేటలో ఎమ్మెల్యే ఓడినా కేసీఆర్ గెలుస్తారని ఇక్కడి ప్రజలు అనుకున్నారని, రాష్ట్రమంతా ఇలాగే అనుకునే మోసపోయారని కేటీఆర్ చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. గత ఏడాది మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ దాడులు చేసి నోట్ల కట్టలు దొరికాయని వార్తలు వచ్చాయని, ఇప్పుడు ఈడీ, మంత్రి ఎవరూ నోరు విప్పడం లేదని చెప్పారు. దీనిని బట్టే కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని తెలుస్తోందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సభలో ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి, జైపాల్‌యాదవ్, పట్నం నరేందర్‌రెడ్డితోపాటు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# భారత్‌కు విజయ 'తిలకం'



దుబాయ్: ఆసియా కప్ టి20 టోర్నీలో భారత్ విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా టోర్నీ చరిత్రలో 9వ సారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం హోరాహోరీగా సాగిన ఫైనల్లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 57బీ 5 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ సెంచరీ సాధించగా, ఫఖర్ జమాన్ (35 బంతుల్లో 46బీ 2 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 58 బంతుల్లో 84 పరుగులు జోడించారు. పాక్ కేవలం 33 పరుగులకే చివరి 9 వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ (4/30) ఆకట్టుకోగా... బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా 2 వికెట్లు తీశారు.

అనంతరం భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' తిలక్ వర్మ (53 బంతుల్లో 69 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్సులు) అజేయ అర్ధ సెంచరీ సాధించగా... శివమ్ దూబే (22 బంతుల్లో 33బీ 2 ఫోర్లు, 2 సిక్సులు), సంజు సామ్సన్ (21 బంతుల్లో 24బీ 2 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచి విజయంలో కీలక పాత్ర పోషించారు.

**రాణించిన ఓపెనర్లు...**

భారత్‌తో ఆడిన సూపర్%-%4 మ్యాచ్ తరహాలోనే ఈసారి కూడా పాక్ ఇన్నింగ్స్ జోరుగా మొదలైంది. ఓపెనర్లు ఫర్హాన్, ఫఖర్ పదునైన షాట్లతో సరైన పునాది వేశారు. ముఖ్యంగా ఫర్హాన్ దూకుడు ప్రదర్శిస్తూ బుమ్రా ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. పవర్‌ప్లేలో 45 పరుగులు చేసిన జట్టు... తర్వాతి 4 ఓవర్లలో 42 పరుగులు రాబట్టడంతో 10 ఓవర్లు ముగిసేసరికి స్కోరు 87 పరుగులకు చేరింది.

గత మ్యాచ్‌లో భారత్‌పై పాక్ తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టానికి 91 పరుగులు సాధించింది. 35 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ఫర్హాన్‌ను వరుణ్‌ను అవుట్ చేయడంతో పాక్ తొలి వికెట్ కోల్పోయింది. మూడో స్థానంలో వచ్చిన సయీమ్ అయూబ్ (14) ఈసారి రెండంకెల స్కోరు చేయగలిగాడు. 12.4 ఓవర్లలో జట్టు స్కోరు 113/1 వద్ద నిలిచింది. ఈ దశలో మరో 44 బంతులు మిగిలి ఉండగా పాక్ భారీ స్కోరు సాధించడం ఖాయమనిపించింది.

అయితే భారత బౌలర్లు చెలరేగడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. పాక్ బ్యాటర్లు ఎవరూ కనీసం క్రీజ్‌లో నిలవలేక చెత్త షాట్లతో వరుసగా వికెట్లు సమర్పించుకున్నారు. వరుసగా నాలుగు ఓవర్లలో ఒక్కో వికెట్ చొప్పున అయూబ్, హారిస్ (0), ఫఖర్, తలత్ (1) వెనుదిరిగారు. ఆ తర్వాత ఒకే ఓవర్లో మూడు వికెట్లతో కుల్దీప్ పాక్ పని పట్టాడు. అతడిని ఎదుర్కోలేక సల్మాన్ (8), అఫ్రిది (0), ఫహీమ్ (0) అవుటయ్యారు. మిగిలిన రెండు వికెట్లు తీసేందుకు భారత్‌కు ఎక్కువ సమయం పట్టలేదు. 39 బంతుల వ్యవధిలో పాక్ చివరి 9 వికెట్లు చేజార్చుకుంది!

**కీలక భాగస్వామ్యాలు...**

ఛేదనలో భారత్ ఆరంభంలో తడబడింది. అద్భుత ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5)ను నిలువరిచడంలో పాక్ సఫలం కాగా... కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుబ్‌మన్ గిల్ (12) కూడా విఫలమయ్యారు. దాంతో స్కోరు 20/3కి చేరింది. ఈ దశలో తిలక్, సామ్సన్ కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు చక్కటి షాట్లతో ఇన్నింగ్స్‌ను నడిపించారు.

నాలుగో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జత చేసిన అనంతరం సామ్సన్ వెనుదిరిగాడు. అయితే తిలక్, దూబే భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా పయనించింది. వీరిద్దరు 40 బంతుల్లోనే 60 పరుగులు జోడించడంతో జట్టు విజయం దాదాపుగా ఖాయమైంది. విజయానికి 10 పరుగుల దూరంలో దూబే అవుటైనా... తిలక్, రింకూ సింగ్ (4 నాటౌట్) కలిసి మ్యాచ్‌ను ముగించారు.

తిలక్ వర్మ
పరుగులు 69
బంతులు 53
1%ఇ 27
2 ఇ 3
4 ఇ 3
6 ఇ 4
స్ట్రయిక్‌రేట్ 130.18

బుమ్రా అలా...

భారత్‌తో గత మ్యాచ్‌లో పాక్ బౌలర్ రవూఫ్ యుద్ధంలో భారత విమానాలు నేలకూలినట్లుగా సైగలు చేస్తూ తమ దుర్బుద్ధిని ప్రదర్శించాడు. దీనిపై అతనికి ఐసీసీ జరిమానా కూడా విధించింది. ఫైనల్లో చక్కటి బంతితో రవూఫ్‌ను బుమ్రా బౌల్డ్ చేశాడు. వెంటనే బుమ్రా కూడా అదే తరహాలో విమానం నేలను ఢీకొట్టినట్లుగా సైగ చేస్తూ రవూఫ్‌ను సాగనంపడంతో స్టేడియం హోరెత్తిపోయింది.

**ట్రోఫీని స్వీకరించని భారత జట్టు**

దుబాయ్: ఆసియా కప్ ఫైనల్ తర్వాత అనూహ్యం చోటు చేసుకుంది. మ్యాచ్ ముగిసి గంట సమయం దాటినా బహుమతి ప్రదానోత్సవం జరగలేదు. దాంతో ఏం జరిగిందనే అంశంపై చర్చ మొదలైంది. భారత జట్టు విజేత ట్రోఫీని స్వీకరించే విషయంలో వివాదం నెలకొనడమే అందుకు కారణమని తేలింది.

ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ అయిన మొహసిన్ నఖ్వీ చేతుల మీదుగా కప్‌ను అందుకునేది లేదని టీమిండియా స్పష్టం చేసింది. చివరకు నఖ్వీ నుంచి మాత్రమే కాదు...తాము అసలు ట్రోఫీని తీసుకునేది లేదని సమాచారం ఇచ్చింది. దాంతో నిర్వాహకులు ట్రోఫీ ప్రదానోత్సవం లేకుండానే కార్యక్రమాన్ని ముగించారు. తిలక్, దూబే, అభిషేక్ మాత్రం తమ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు.

'క్రీడా మైదానంలో ఆపరేషన్ సిందూర్... ఫలితం మాత్రం ఒక్కటే... భారత్ విజయమే... మన క్రికెటర్లకుఅభినందనలు'. %-%నరేంద్ర మోదీ, భారత ప్రధాని

**స్కోరు వివరాలు**

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫర్హాన్ (సి) తిలక్ వర్మ (బి) వరుణ్ 57బీ ఫఖర్ (సి) కుల్దీప్ (బి) వరుణ్ 46బీ అయూబ్ (సి) బుమ్రా (బి) కుల్దీప్ 14బీ హారిస్ (సి) రింకూ (బి) అక్షర్ 0బీ సల్మాన్ (సి) సామ్సన్ (బి) కుల్దీప్ 8బీ తలత్ (సి) సామ్సన్ (బి) అక్షర్ 1బీ నవాజ్ (సి) రింకూ (బి) బుమ్రా 6బీ అఫ్రిది (ఎల్బీ) (బి) కుల్దీప్ 0బీ ఫహీమ్ (సి) తిలక్ వర్మ (బి) కుల్దీప్ 0బీ రవూఫ్ (బి) బుమ్రా 6బీ అబ్రార్ అహ్మద్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు 7బీ మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 146. వికెట్ల పతనం: 1%-84, 2-113, 3-114, 4-126, 5-131, 6-133, 7-134, 8-134, 9-141, 10-%146. బౌలింగ్: శివమ్ దూబే 3%-0-23-%0, బుమ్రా 3.1%-0-25-%2, వరుణ్ చక్రవర్తి 4%-0-30-%2, అక్షర్ పటేల్ 4%-0-26-%2, కుల్దీప్ యాదవ్ 4%-0-30-%4, తిలక్ వర్మ 1%-0-9-0.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి) రవూఫ్ (బి) ఫహీమ్ 5బీ గిల్ (సి) రవూఫ్ (బి) ఫహీమ్ 12బీ సూర్యకుమార్ (సి) సల్మాన్ (బి) అఫ్రిది 1బీ తిలక్ వర్మ (నాటౌట్) 69బీ సామ్సన్ (సి) ఫర్హాన్ (బి) అబ్రార్ 24బీ శివమ్ దూబే (సి) అఫ్రిది (బి) ఫహీమ్ 33బీ రింకూ సింగ్ (నాటౌట్) 4బీ ఎక్స్‌ట్రాలు 2బీ మొత్తం (19.4 ఓవర్లలో 5 వికెట్లకు) 150. వికెట్ల పతనం: 1%-7, 2-10, 3-20, 4-77, 5-%137. బౌలింగ్: షాహిన్ అఫ్రిది 4%-0-20-%1, ఫహీమ్ 4%-0-29-%3, నవాజ్ 1%-0-6-%0, రవూఫ్ 3.4%-0-50-%0, అబ్రార్ 4%-0-29-%1, అయూబ్ 3%-0-16-0.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం.





**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**మాన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునిచ్చారని వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహిద్దాం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. ఈ మేరకు మాన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునిచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 126వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కంఠేశ్వర్ మండల బిజెపి నాయకులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీనీ ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్థావించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశియా ఉత్పత్తులను ప్రోత్సాహిస్తూ సహకారం అందించడం జరుగుతుంది అన్నారు.భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్న ప్రతిభను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునేల ఎదగడం గర్వకారణం అన్నారు. నావి, ఎయిర్, రక్షణ, రంగాలతో పాటు గ్రామీణ స్థాయి మహిళలు సైతం చిన్న, చిన్న కుటీర పరిశ్రమలతో అభివృద్ధిని సాధిస్తున్నారని తెలియజేసారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను ప్రధాని గుర్తుచేయడం జరిగిందని అన్నారు.డా. కేశవ బలిరామ్ హెగ్డేవర్,గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయంసేవకులు పని చేయడం జరుగుతుందని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను ఆయన గొప్పతనాన్ని వాల్మీకి రాసిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అయోధ్య రామ మందిర పునః నిర్మాణంతో హిందువులు చిరకాల స్వప్నం నెరవేరిందని గుర్తు చేసారు. దేవి నవరాత్రులు, దీపావళి కానుకగా మోదీ దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా జీఎస్టీ తగ్గింపులు చేసారని అన్నారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరటను ఇచ్చే విదంగా ఉందని అన్నారు.ప్రముఖ లలిత కళ రంగాలలో పేరు పొందిన వారికీ ప్రోత్సాహంగా పద్మశ్రీతో గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రముఖ గాయిని లత మంగేష్ కీ నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల లక్ష్మీనారాయణ, జిల్లా సెక్రెటరీ జ్యోతి గారు, మండల అధ్యక్షులు శక్తి కేంద్ర చార్జిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు.

- భక్తులను మంత్రముగ్ధం చేసిన ఆధ్యాత్మిక వైభవం.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్**





నగరంలోని శ్రీ వారాహి దేవి క్షేత్రంలో ఆరవ రోజైన ఆదివారం నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. ప్రత్యేక అభిషేకం, పుష్పార్చన, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల ఆధ్యాత్మిక హృదయాలను స్ఫూర్తిదాయకంగా చేసింది. ఆలయ ప్రాంగణం భక్తుల జపధ్వనులతో మార్మోగి, ప్రతీ ఒక్కరు దేవి కరుణ, ఆశీర్వాదాలను పొందేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలు భక్తులను మంత్రముగ్ధం చేయడమే కాకుండా, సాంప్రదాయ భక్తి పద్ధతులను యువతలోనూ ప్రేరేపించాయి. ప్రతి రోజూ ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభవాలు, పూల అలంకరణలు, ఘంటానాదాలు, శంఖనాదాలతో వాతావరణాన్ని దివ్యంగా మార్చాయనీ ఆలయ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ తెలిపారు.

# తెలంగాణ సంస్కృతిలో “బతుకమ్మ”కు విశేష స్థానం.

**సద్దుల బతుకమ్మకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**బతుకమ్మ ఘాట్ ను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలిన.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



తెలంగాణ సంస్కృతిలో “బతుకమ్మ”కు విశేష స్థానం అని, సద్దుల బతుకమ్మకు విస్తృత ఏర్పాట్లు చేయాలనీ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30 న సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం నగరంలో ఉన్న బొడ్డెమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ను అర్బన్ ఎమ్మెల్యే మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు ప్రకృతిని, పార్వతి దేవిగా పూజిస్తూ ఆనందోత్సవాల మధ్య ఆఖరి రోజున సద్దుల బతుకమ్మగా నిమజ్జనం చేయడం అనవయితీగా వస్తుందని అన్నారు.సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఇందూర్ నగరంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో, ఘాట్ వద్ద పరిశుభ్రత, కాంతివంతమైన విద్యుత్ వెలుగులు, త్రాగునిరు మరియు ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా, భద్రతగా జరుపుకో వాలని సూచిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్ల ను సమయాను కూలంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ సుదర్శన్ రెడ్డి, ఏఈ ఇనాయత్ అలీ, మున్సిపల్ సిబ్బంది తాజా మాజీ కార్పొరేటర్లు ఇల్లేందుల మమతా, ప్రభాకర్, వెల్డింగ్ నారాయణ, బీజేపీ నాయకులు చిరంజీవి, రాజశేఖర్ పాల్గొన్నారు.



# నాలుగు వ్యవస్థలు కునారిల్లి పోతున్నాయి.



**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్:**

ప్రజాస్వామ్యానికి పునాదులైన శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు మూడు స్తంభాలైతే నాలుగో స్తంభం మీడియా అని ఈ నాలుగు వ్యవస్థలు కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిన మాదిరిగా కునారిల్లిపోతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థలను తిరిగి నిలబెట్టడంతో పాటు దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రగతిశీల శక్తులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ స్టేట్ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో ‘ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడాలి’ అనే అంశంపై సదస్సు ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సదస్సుకు టిఎస్ చైర్మన్ జస్టిస్ బి.చంద్రకుమార్ అధ్యక్షతన వహించగా ముఖ్య వక్తగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, వక్తలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వామపక్ష, ప్రజా, పౌర హక్కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సదస్సులో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, పేదల హక్కుల కోసంపోరాడుతున్న వ్యక్తులు అక్రమంగా జైళ్లలో బంధించబడుతుంటే దేశాన్ని దోచుకుంటున్న కొంతమంది దొంగలు మాత్రం గద్దేనెక్కుతుండడం దేశానికి పట్టిన గ్రహణమని ఆయన పేర్కొన్నారు. దేశంలో కొద్దో గొప్పో న్యాయవ్యవస్థ పనిచేస్తున్నందునే సమాజం మనుగడ సాగిస్తోందని, న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయాల్సి ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు జరిగే ప్రతి ఉద్యమంలో సిపిఐ ప్రత్యక్షంగా పూర్తిగా భాగస్వామ్యం అవుతందని కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. తెలంగాణ సాయుధ పోరాట యోదులు కందిమళ్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఈవిఎంల ద్వారా ఓట్ల చోరీకి పాల్పడుతూ గద్దేనెక్కిన బిజెపి దేశంలోని అన్ని ప్రధాన సంస్థలను చెరబట్టి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తోందన్నారు. బిజెపి అధికారానికి చరమగీతం పాడేందుకు ఈవిఎం విముక్తి భారత్ పేరుతో ప్రజాఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, ఇందుకు ప్రశాంత్ భూషణ్ దేశ వ్యాప్తంగా న్యాయకత్వం వహించాలని కోరారు.







**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

**దేవి నవరాత్రుల సందర్బంగా నగరంలోని పలు దేవి మాత మండపాలను ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ దర్శించుకున్నారు.**



# ఆసియా కప్ ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించిన భారత్

ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్ ఫైనల్ లో దాయాది జట్టు పాకిస్థాన్‌పై భారత్ మరుపురాని విజయం సాధించింది. 41 ఏళ్ల ఆసియా కప్ టోర్నీ చరిత్రలోనే తొలిసారి ఫైనల్‌లో తలపడ్డ ఇరుజట్లలో.. టీమ్‌ఇండియాదే ఆధిపత్యం. నరాలు తెగే ఉత్కంఠ పోరులో.. భారత్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. తిలక్ వర్మ (69లి) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో భారత్ ఖాతాలో తొమ్మిదో ఆసియా కప్ టైటిల్ చేరింది. అయితే మ్యాచ్ అనంతరం భారత జట్టు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని తీసుకునేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. పాక్ మంత్రి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ఇస్తుండడమే ఇందుకు కారణం. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే టీమ్‌ఇండియా ఆటగాళ్లు డగౌట్‌కు చేరుకున్నారు. భారత్ ట్రోఫీని నిరాకరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో గ్రౌండ్‌కు తీసుకొచ్చిన ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. భారత ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే ఆనందంతో పరవశించారు. ఇక ట్రోఫీ గెలిచిన భారత్‌కు రూ. 21 కోట్ల ప్రైజ్ మనీ దక్కింది. ఆటగాళ్లు, సిబ్బందికి ఈ డబ్బులు దక్కనున్నాయి.

ట్రోఫీని గ్రౌండ్ నుంచి వెనక్కి తీసుకెళుతున్న సిబ్బంది

ఈ విజయంతో దేశమొత్తం సంబరాల్లో మునిగి ఉంటుందని సూర్య పేర్కొన్నారు. ఆసియా కప్ ఫైనల్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ పాల్గొన్నారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ విజయం దేశ ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చిందించి ఉంటుందని సూర్య అన్నాడు.



# గాడ్ ఆఫ్ ఫియర్...దేవర-2 పై అధికారిక ప్రకటన

యంగ్ -టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ- జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడించింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది.

అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.

# ట్రిపుల్ ఎక్స్..సీక్వెల్‌లో దీపికా పడుకొణె




తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు- తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు- సమాచారం. ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది.

# శరవేగంగా లెనిన్ చిత్రీకరణ శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే



అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.







# తుదిదశకు ది రాజాసాబ్ మూవీ చిత్రీకరణ

## 1న ట్రైలర్ విడుదల చేసే ఛాన్స్

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ మారుతి దర్శకత్వంలో రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్5 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 1 న విడుదల చేయబోతున్నట్లు- సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీ-వీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు- బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీ-జీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




# ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు

కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు,

తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో

ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు-, నాయకత్వంతో పాటు- తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు- ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.




# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు

**కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్**

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

